తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మారని అధికారుల తీరు..

**-బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ..**





**పాలేరు ఆర్సీ . (04మార్చి )**
పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం ఎంత చెప్పినా, ఎంత మొర పెట్టుకున్న అధికారుల తీరులో మాత్రం మార్పు రావటం లేదు.ఇందుకు కూసుమంచి మండలం లో తుర్కగూడెం - కిస్టాపురమ రహదారి మరొకసారి అధికారుల నిర్లక్ష్యానికి చిరునామా అవుతుంది.గతంలో సీసీ రోడ్లు నిర్మాణంలో, కేసిఆర్ డబుల్ బెడ్ రూమ్ భవన నిర్మాణం పనులు లో వాడిన ఇసుక కంటే మరింత దారుణంగా ఉంది. ఇక్కడ వాడుతున్న ఇసుక..ఈ రోజూ స్థానిక నాయకులు తో కలిసి రోడ్డు నిర్మాణం లో భాగంగా నిర్మిస్తున్న కల్వర్ట్ నిర్మాణం పనులు అత్యంత నాసిరకంగా ఉన్నాయి. వందకు వందశాతం నిర్మాణంలో వాడుతున్న ఇసుక, ఎటువంటి నాణ్యత లేకపోగా,అది మొరాం కంటే దారుణంగా ఉంది. ఇంచు మించు మట్టి కు అటు ఇటూ గా ఉంది.అలాంటి దానిని కల్వర్టు నిర్మాణంలో ఎలా వాడుతున్నారో సంబధిత అధికారులు తెలియచేయాలి.అధికారుల పర్యవేక్షణ లేకపోవటం ప్రజలకు శాపంగా మారుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా ధనం లెక్కకు మించి వృధా అవుతుంది.అధికారులు , కాంట్రాక్టర్ల తో కలసి కుమ్మక్కు అయ్యారు అనిపిస్తుంది అక్కడ నిర్మాణాలు చూస్తుంటే.ఈ రోజు కొన్ని పత్రికల్లో డి ఇ వివరణ ఇస్తూ అక్కడ నిర్మాణాలు ఆపి, ఇసుక మార్చి నాణ్యత తో నిర్మాణం చేపడుతము అని చెప్పిన మాటలు నీటి మూటలు గా మిగిలాయి...స్వయంగా మంత్రి నియోజకవర్గంలో నిర్మాణాలు ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి ఊహించుకోవచ్చు. మంత్రి ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులపై మరియు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. అదేవిధముగా మరెక్కడా ఇటువంటి నాసిరకం నిర్మాణంలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పిట్టల వేణు,గుండా విజయ్ పాల్ రెడ్డి, దామళ్ళ కోటి తదితరులు పాల్గొన్నారు.

## నాగండ్ల శ్యామలమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**పాలేరు ఆర్సీ. (తరంగాలు).**
జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల నాగండ్ల భద్రయ్య సతీమణి నాగండ్ల శ్యామలమ్మ అనారోగ్య కారణంతో ఈరోజు ఉదయం మరణించడం జరిగింది.. వారి భౌతికకాయానికి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి . పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జుజ్జులరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కణతాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కొండా మహిపాల్, శేఖర్ రెడ్డి, పడిశాల వినయ్, వేముల కవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంకా చెల్లించని రెమ్యూనరేషన్..!!!







**-నిధులు మంజూరైనా చెల్లింపులో జాప్యం ఎందుకు...???**
**-చెల్లించినట్లుగా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన**
**-సర్వేలో ఒత్తిడి పెంచిన అధికారులు రెమ్యూనరేషన్ చెల్లింపులో మాత్రం నిర్లక్ష్యం**
**-అధికారుల తీరు సరికాదు**
**-రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలి**
**-తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**

**కేసముద్రం, మార్చి 04, (తరంగాలు)**
మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో సర్వే రెమ్యునరేషన్ చెల్లింపు జాప్యం పై నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో పాల్గొన్న ఉద్యోగ ,ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్దేశించిన గడువులో సర్వే పూర్తి చేయుటకు గాను ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. సర్వే పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసిందని వివరించారు .కానీ అధికారులు నేటికీ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించలేదని విమర్శించారు. సర్వే త్వరగా పూర్తి చేయాలని ప్రతిరోజు తీవ్ర వత్తిడి తెచ్చిన అధికారులు రెమ్యూనరేషన్ చెల్లింపులో మాత్రం ఎందుకింత జాప్యం చేస్తున్నారు..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం కూడా సర్వే రెమ్యూనరేషన్ చెల్లించినట్లుగా అసెంబ్లీలోనే ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రెమ్యూనరేషన్ సత్వరమే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు కార్యదర్శి వీసం నరసయ్య ఊటుకూరి ప్రణయ్ కుమార్, ఏ.రమాదేవి, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ , అప్పాల నాగరాజు , ఎం . నరసింహస్వామి, సురేష్ కుమార్ , భూక్య శ్రీనివాస్, టీ బీ విజయ్ లు పాల్గొన్నారు.

## రోయింగ్ సీనియర్ నేషనల్ పోటీలకు ఎంపికైన నల్లగొండ హేమంత్..






**కేసముద్రం, మార్చి04, (తరంగాలు)**
మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే 42వ రోయింగ్ సీనియర్ నేషనల్ ఛాంపియన్ పోటీలకు నల్లగొండ హేమంత్ ఎంపికైనట్లు జేఎన్టీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.కేసముద్రం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన హేమంత్ గతంలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడని పీడీ అశోక్ వివరించారు.నేషనల్ పోటీలకు హేమంత్ ఎంపిక పట్ల జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, రోయింగ్ ఇండియన్ కోచ్ ఇస్మాయిల్ బేగ్, లయోలా కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డితోపాటు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులు చనిపోతుంటే.. ఢిల్లీ యాత్రలు అవసరమా

**-రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**



**నర్సంపేట మార్చి 04 తరంగాలు:**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడానికి ఢిల్లీ యాత్రలు చేస్తున్న రేవంత్ రెడ్డి కి రైతన్నల చావులు కనబడటం లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ, వడ్లకు బోనస్ మరియు రైతు బీమా పథకాలు అమలు చేయకుండా ఎగవేతకు కుట్ర పన్నుతోందని అన్నారు. గత రెండు నెలలుగా రైతులకు చెల్లించవలసిన రూ.438 కోట్లు వడ్ల బోనస్ డబ్బులను ఎగవేసేందుకు రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతుండని విమర్శించారు. రైతులు బోనస్ డబ్బులు అడుగుతున్నారని వడ్ల కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ కౌలు రైతుల విచారణ పేరుమీద కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో 2630 మంది రైతులకు రెండో విడత పంట నష్టపరిహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే మిగిలిపోయి ఉందని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే రేవంత్ రెడ్డి మాత్రం చోద్యం చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్రలు చేస్తుండడం దారుణం అన్నారు. రైతు బీమా కోసం ఎల్ఐసి కి చెల్లించవలసిన ప్రీమియం రూ. 750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఎల్ఐసి కి ప్రీమియం చెల్లించకపోవడం వలన రైతు బీమా వచ్చే అవకాశమే లేదన్నారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారని మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడొద్దు అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఐదు లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి 40 లక్షల రైతులకు ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో రూ.1450 కోట్ల ప్రీమియం చెల్లించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు రూ. 750 కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టాడని సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుందన్నారు. దాదాపు 3 వేలకు పైగా కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా పరిహారం దక్కలేదని అన్నారు. ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో జనాలు గోసపడుతుంటే కనీసం వారు చనిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని గ్రామాలలో రైతులు ఆందోళన చెందుతున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి మాటలే తప్ప చేతలు లేవని రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థం అయిందని పెద్ది తెలిపారు. సమయంలో రైతులకు ఇచ్చిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల విజయం..

**-పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేసు సతీష్ కుమార్**
**-ఘనంగా మండల కేంద్రంలో విజయోత్సవ వేడుకలు**





**గణపురం,మార్చి 04 తరంగాలు:**
వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయ లోక విజయమని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేసు సతీష్ కుమార్ పేర్కొన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించడంతో మంగళవారం పలు పాఠశాలల్లో పీఆర్టీయూటీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో టపాసులు కాల్చారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల పుర్తి అవగాహన కలిగి ఉన్న శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో ఉపాధ్యాయ హృదయాల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దూలం కుమారస్వామి గౌడ్, పీఆర్టీయూటీఎస్ మండల బాధ్యుడు రఘునాథ రెడ్డి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ బాపు రాజేందర్, స్రవంతి బాబురావు, చందు, శ్రావణ్, చంద్రమౌళి, జలంధర్, తిరుపతి, జ్యోతి, భాగ్యలక్ష్మి, పద్మ, రేఖ, కుమారస్వామి, రాంబాబు, ముస్తఫా, జోష్న, అఫ్రోజ్, చంద్రకళ, సుధాకర్ రెడ్డి సాంబయ్య, భాస్కర్, విజయలక్ష్మి, దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

